**మంచిమాట**

గెలవాలన్న స్ఫూర్తితో పోరాడు...
ఓడినా తట్టుకోగలవు.
గెలిచి తీరాలనే అహంతో పోరాడకు...
ఓడిపోతే తట్టుకోలేవు.

RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

శనివారం, 14 ఫిబ్రవరి 2026 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 04 | సంచిక 89

# మున్సిపల్ ఎన్నికలు..
# సత్తా చాటిన హస్తం పార్టీ

**మొత్తం 116 మున్సిపాలిటీలలోని 2,582 వార్డుల్లో ఫలితాలు వెలువడ్డాయి**

**హైదరాబాద్, ఫిబ్రవరి 13:** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మొత్తం 116 మున్సిపాలిటీలలోని 2,582 వార్డుల్లో ఫలితాలు వెలువడ్డాయి. వీటిలో 1,347 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. దీంతో 66 మున్సిపాలిటీలను ఆ పార్టీ కైవసం చేసుకుంది. ఇక బీఆర్ఎస్ 717 వార్డుల్లో గెలుపొందింది. దాంతో 13 మున్సిపాలిటీలను ఆ పార్టీ దక్కించుకుంది. బీజేపీ 261 వార్డుల్లో గెలుపొం దారు. స్వాతంత్ర అభ్యర్థులు.. 256 వార్డుల్లో విజయం సాధించారు. 38 మున్సిపాలిటీల్లో మాత్రం ఏ పార్టీకి పూర్తి స్థాయి మెజార్టీ రాలేదు. దీంతో హంగ్ ఏర్పడింది. మహబూబ్‌నగర్ జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కైవసం



చేసుకుంది. అలాగే జగిత్యాలలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి మద్దతుదారులు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం గమనార్హం. కార్పొరేషన్లలో సైతం హస్తం హవా..తెలం గాణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఏడు కార్పొరేషన్లకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో రామగుండం, మంచిర్యాల, నల్గొండ, కొత్తగూడెం కార్పొరేషన్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఇక కరీంనగర్ కార్పొరేషన్‌లో బీజేపీ తన సత్తా చాటింది. మహబూబ్‌నగర్‌లో కౌంటింగ్ ప్రక్రియ కొనసా గుతోంది. ఈ స్థానం సైతం కాంగ్రెస్ పార్టీ దక్కించుకునే అవకాశాలు అధికంగా ఉన్నాయనే ప్రచారం సాగుతోంది.

## ప్రజా పాలన ఫలితమే ఈ విజయం
## : సీఎం రేవంత్ రెడ్డి..




**హైదరాబాద్:** తెలంగాణ మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లలో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితమని.. పార్టీ పట్ల వారికి ఉన్న అనంతమైన అభిమానానికి నిదర్శనమని కొనియాడారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. భుజాలు కాయలు కాసేలా పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితమని రేవంత్ అన్నారు. రాష్ట్రంలో రెండేళ్ల ప్రజాపాలన, పేద- మధ్య తరగతి ప్రజల సంక్షేమం, ప్రపంచ స్థాయి ప్రణాళికలు, కార్యాచరణతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఈ తీర్పు ద్వారా తమ సంపూర్ణ ఆమోదం తెలిపారని అన్నారు. ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు రేవంత్. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకితం అవుతామన్నారు.

## ఎన్నికల్లో ఓడిపోయామని బాధపడకండి..
### గులాబీ శ్రేణులకు ధైర్యం చెప్పిన కేటీఆర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 13 :** మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్ వేదికగా కేటీఆర్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించామని వ్యాఖ్యానించారు. తమ విజయంతో కాంగ్రెస్ నేతల నోళ్లు మూతపడ్డాయని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో మనం ఓడిపోయామని బాధపడొద్దని గులాబీ శ్రేణులకు ధైర్యం చెప్పారు. 'నేనే రాజు.. నేనే మంత్రి' అన్నవాళ్లు చరిత్రలో కలిశారని కేటీఆర్ అన్నారు. రేవంత్‌రెడ్డికి దమ్ముంటే ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు వెళ్లాలని సవాల్ విసిరారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు బాగా పనిచేశారని కేటీఆర్ ప్రశంసించారు. 117 స్థానాల్లో మాకు మంచి ఫలితాలు వచ్చాయని కేటీఆర్ తెలిపారు.

# ఫలితాల వేళ బిగ్ ట్విస్ట్
## రంగంలోకి కీలక నేతలు – సీన్ ఛేంజ్..

**హైదరాబాద్ :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెల్లడి అవుతున్నాయి. అధికార కాంగ్రెస్ ఏకపక్షంగా విజయం సాధిస్తున్నట్లు స్పష్టం అవుతోంది. ఈ ఎన్నికలను ప్రతిష్ఠా త్మకంగా తీసుకున్న బీఆ ర్ఎస్, బీజేపీకి నామమాత్రంగా మున్సిపాల్టీలు దక్కుతు న్నాయి. ఒక కార్పోరేషన్ బీజేపీ ఖాతాలో పడటం ఖాయంగా కనిపిస్తోంది. ఇదే సమయంలో అనూహ్య ట్విస్ట్ చోటు చేసుకుంది. కొన్ని కార్పో రేషన్ల ఫలితాలు హోరా హోరీగా మారాయి. దీంతో.. ముఖ్య నేతలు రంగంలోకి దిగారు. క్యాం పు రాజకీయాలు మొదలయ్యాయి. ప్రతీ క్షణం ఉత్కంఠగా మారుతోంది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ మెజార్టీ మున్సి పాల్టీలు, కార్పోరేషన్లు విజయం సాధించింది. మె దక్ మినహా



మిగిలిన జిల్లాల్లో కాంగ్రెస్ కు ఏకపక్ష ఫలితాలు కనిపిస్తున్నాయి.

90 మున్సిపాల్టీల్లో కాంగ్రెస్ పాగా వేసింది. బీఆర్ఎస్ కేవలం 12, బీజేపీకి ఒక్క మున్సిపాల్టీకి పరిమితం అయ్యే అవకాశం కనిపిస్తోంది. ఏడు కార్పోరేషన్లలో 5 కాంగ్రెస్ గెలుస్తుండగా.. బీజేపీ ఒక స్థానం, ఇతరులు మరో స్థానం దక్కించుకుంటున్నట్లు ట్రెండ్స్ స్పష్టం చేస్తున్నాయి. బీఆర్ఎస్ కు ఒక్క కార్పోరేషన్ కూడా దక్కకపోవటం ఆ పార్టీ నేతలకు అంతు చిక్కటం లేదు. పలు చోట్ల అధి కార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ మధ్య గట్టి పోటీ నడుస్తోంది. ఇక.. మరో 12 మున్సి పాల్టీ ల్లో హంగ్ ఏర్పడింది. ఈ నేపథ్యంలో స్వతంత్ర అభ్యర్థులు, ఎక్స్ అఫిషియో సభ్యులు కీలకం కానున్నారు. హంగ్ మున్సి పాల్టీల్లో కీల కం గా మారిన ఎమ్మెల్యేలు, ఎంపీలుహంగ్ ఏర్పడిన స్థానాల్లో కానున్నారు.

# ఎన్ని కట్టుకథలు చెప్పినా ప్రజలు
# మాకే పట్టం కట్టారు



**హైదరాబాద్:** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగించిందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 116 మున్సిపాలిటీల్లో 83 స్థానాలను స్పష్టమైన ఆధిక్యతతో కాంగ్రెస్ గెలిచిందని స్పష్టం చేశారు. ఓట్లు వేసి విజయం వైపు నడిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియ జేశారు. హైదరాబాద్ గాంధీ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాలొ న్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను విశ్వసించి రాష్ట్ర ప్రజలు గెలిపించారన్నారు. ప్రతిపక్ష పార్టీలు గాలి కబుర్లు, కట్టు కథలు ఎన్ని చెప్పినా ప్రజలు తమవైపే నిలిచారన్నారు. ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్లు ప్రచారం చేశారని ఆగ్రహించారు భట్టి. ప్రజలు అన్ని అంశాలు గమనించారు కాబట్టే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి విజయం అందించారని చెప్పుకొచ్చారు. గెలుపుతో తమపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు ఉపము ఖ్యమంత్రి. 116 మున్సిపాలిటీల్లో 83 స్థానాలను కాంగ్రెస్ గెలిచిం దని.. స్వతంత్ర అభ్యర్థులు సైతం కాంగ్రెస్ వైపే వస్తున్నారని చెప్పా రు. హస్తం పార్టీకే వారంతా మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. సంపూర్ణ సమాచారం ప్రకారం 90 నుంచి 94 స్థానాలు గెలువబోతున్నట్లు జోస్యం చెప్పారు భట్టి. రెండు, మూడు దశాబ్దాల్లో భారీ మెజారిటీ రావడం ఇదే మొదటిసారని చెప్పుకొచ్చారు. 5 కార్పొరేషన్లలోనూ గెలిచామని.. రెండు కార్పొరేషన్లలో హంగ్ ఏర్పడిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవుపలికారు.
మీడియాలో కనపడేందుకు మాత్రమే బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసిందని ధ్వజమెత్తారు.

# హస్తం హవా
## ములుగు మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం



**ములుగు:** ములుగు మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత జరిగిన మొట్టమొదటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది. మొత్తం 20 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ ఏకంగా 12 వార్డులను కైవసం చేసుకుని స్పష్టమైన మెజారిటీని సాధించింది. వీరికి తోడు మరో ఇద్దరు కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు కూడా విజయం సాధించడంతో మున్సిపాలిటీపై కాంగ్రెస్ పట్టు మరింత బలపడింది. ఇక ప్రతిపక్షాల విషయానికి వస్తే, బీఆర్ఎస్ 5 వార్డులకు పరిమితం కాగా.. బీజేపీ కేవలం ఒక వార్డులో మాత్రమే గెలుపొందింది. ఈ విజయంతో ములుగు పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాల్లో మునిగిపో యాయి. పురపోరులో హస్తం హవాపై మంత్రి సీతక్క హర్షంవిజయం సాధించిన అనంతరం కౌన్సిలర్లు ములుగు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి సీతక్కను కలిశారు. ఈ సందర్భంగా ఆమె విజేతలకు శాలువాలు కప్పి, స్వీట్లు తినిపించి ఘనంగా సన్మానించారు. ములుగు అభివృద్ధి కోసం కౌన్సిలర్లు నిరంతరం శ్రమించాలని ఆమె సూచించారు. మున్సిపాలిటీ ఏర్పాటైన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లోనే

## మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్
### కాంగ్రెస్, బీజేపీలకు కవిత షాక్.. తొలి విజయం




**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో మరికొన్ని గంటల్లో మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు ఏ పార్టీ దూసుకుపోయిందో తేలను ంది. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ ఈ ఎన్నికలలో హోరాహోరీగా తలపడగా, ఈ అన్ని పార్టీ లకు షాక్ ఇస్తూ తెలంగాణ జాగృతి కవిత ఇచ్చిన మద్దతుతో ఓ కొత్త పార్టీ జోగులాంబ గద్వాల జిల్లాలో మున్సిపాలిటీ పైన జెండా ఎగురవేసింది. ప్రధాన పార్టీలకు మైండ్ బ్లాంక్ అయ్యే షాక్ ఇచ్చిన కవితజోగులాంబ గద్వాల జిల్లాలోని వడ్డేపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలలో ప్రధాన పార్టీలకు దిమ్మ తిరిగి మైండ్ బ్లాంక్ అయింది. ఈ ఎన్నికల ఫలితా లలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఒక సంచలనం నమోదయింది. కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ పార్టీలకు షాక్ ఇస్తూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలైన కవిత మద్దతుతో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ విజయం సాధించింది. వడ్డేపల్లి మున్సిపాలిటీలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ విజయంవడ్డేపల్లి మున్సిపాలిటీకి సంబంధించి మొత్తం పది వార్డులకు జరిగిన ఎన్నికలలో ఆల్ ఇండి యా ఫార్వర్డ్ బ్లాక్ ఎనిమిది వార్డులలో విజయం సాధించింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చెరొక వార్డును పంచుకున్నాయి. దీంతో వడ్డేపల్లి మున్సిపాలిటీ ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ వశం చేసుకుంది. అయితే ఇక్కడ కవిత మద్దతు వల్లే ఇక్కడ ఈ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారన్న చర్చ జరుగుతోంది. కవిత మద్దతు ప్రకటించిన పార్టీ విజయంఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులు సింహం గుర్తుతో ఎన్నికలలో పోటీ చేసి విజయం సాధించడంతో పార్టీ కార్యకర్తలు వడ్డేపల్లిలో సంతోషంలో మునిగిపోయారు. మరోవైపు జాగృతి కార్యకర్తలు సైతం ఈ విజయం కవిత కారణంగానే సాధ్యమైంది అంటూ జోష్ లో ఉన్నారు. మున్సిపల్ ఎన్నికలలో ప్రత్యక్షంగా పోటీ చేయనప్పటికీ పనిచేసే నాయకులను, మంచి నాయకులను ఎన్నుకోవాలని
పిలుపునిచ్చిన కవిత వడ్డేపల్లిలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి
తన మద్దతును ప్రకటించారు.

# హెరిటేజ్ కల్తీ నెయ్యి పై సీరియస్

**అమరావతి :** కల్తీ నెయ్యి సరఫరా అంశాన్ని ఉద్దేశపూర్వకంగా హెరిటేజ్ సంస్థతో ముడిపెట్టి ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు సీఎం చంద్రబాబు. ఏపీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ఆయన విస్తృతంగా మాట్లాడారు. గత ప్రభుత్వ పాలనలో జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని పేర్కొన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం లక్ష్యంగా టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి సమన్వయంతో పనిచేశాయని తెలిపారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో రాష్ట్రంలో అనేక సంఘటనలు ప్రజలను బాధించాయని, అసెంబ్లీలో గతంలో పాలకుల ప్రవర్తన తనను వ్యక్తిగతంగా కలచివేసిందని సీఎం అన్నారు. తాను కన్నీళ్లు పెట్టుకున్న సందర్భాలు ఉన్నాయని, తనలాంటి అనేక మంది ప్రజలు కూడా ఆ కాలంలో తీవ్ర వేదన అనుభవించారని వ్యాఖ్యానించారు. విశాఖపట్నంలో పర్యటనకు వెళ్లిన పవన్ కళ్యాణ్ ను అడ్డుకున్న ఘటనను గుర్తుచేసి, గతంలో ప్రజాస్వామ్య హక్కులను అడ్డుకున్నవారే ఇప్పుడు నీతులు చెబుతున్నారని విమర్శించారు. ప్రజలు ప్రతి అం శాన్ని గమనిస్తూ సరైన సమయంలో తగిన నిర్ణయం తీసుకుం టారని అన్నారు. తప్పులను బయటపెట్టకుండా ఉంటే ..శాంతిభద్రతల విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో కొందరు నేరాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తిరుపతి లడ్డూ వ్యవహారం అత్యంత సున్నితమైన అంశమని పేర్కొంటూ,




కొందరు కావాలనే దేవాలయ పవిత్రతను, భక్తుల మనోభావాలను దెబ్బతీయాలని ప్రయత్నించారని అన్నారు. ప్రపం చవ్యాప్తంగా ఉన్న హిందువులు ఒక్కసారైనా శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం ఆనవాయితీగా భావిస్తారని గుర్తుచేశారు. జరిగిన తప్పులను బయటపెట్టకుండా ఉంటే అపవిత్రత కొనసాగుతుందని హెచ్చరించారు. అవాస్తవ కథనాలు..టీటీడీ సహా అన్ని దేవాల యాల్లో పవిత్రతను కాపాడేందుకు కూటమి ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుం టుందని తెలిపారు. కల్తీ నెయ్యి సరఫరా అంశాన్ని ఉద్దేశ పూర్వకంగా హెరిటేజ్ సంస్థతో ముడిపెట్టి ప్రతి ష్టను దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. హెరిటేజ్ కుటుంబ ఆధారిత వ్యాపారమని, దాని బ్రాండ్ ఇమేజ్‌ను విమర్శించారు.

# చైన్ స్నాచింగ్ ఘటనలో వేగంగా స్పందించిన టేక్మాల్ పోలీసులు

**- స్నాచింగ్‌కు పాల్పడిన నిందితుల అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు: టేక్మాల్ ఎస్సై అరవింద్**




**మెదక్,టేక్మాల్,ఫిబ్రవరి,13,మెదక్ టుడే న్యూస్:** మెదక్ జిల్లా టేక్మాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్ ఘటనలో నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన్నట్లు టేక్మాల్ ఎస్ఐ అరవింద్ వెల్లడించారు. వివరాల ప్రకారం తంప్లూర్ గ్రామానికి చెందిన శ్యామల అనే మహిళ పొలం పనులు ముగించుకుని ఇంటికి వస్తుండగా, గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ఆమె మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసును అపహరించి అక్కడి నుండి పరారయ్యారు. బాధితురాలు వెంటనే టేక్మాల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, సమాచార సేకరణ ఆధారంగా నిందితులైన పాపయ్య, పోచయ్య గా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి దొంగిలించిన మూడు తులాల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు.బంగారం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో చైన్ స్నాచింగ్ ఘటనలు అధికమవుతున్నాయని ఎస్ఐ అరవింద్ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఒంటరిగా ప్రయాణించే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# చేగుంట జిల్లా పరిషత్ హైస్కూల్లో ఘనంగా జాతీయ ఆంగ్లభాషా దినోత్సవం.







**చేగుంట ఫిబ్రవరి 13 మెదక్ టుడే న్యూస్**
చేగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోస్వాతంత్ర సమరయోధురాలు, భారత కోకిల సరోజినీ నాయుడు జన్మదినం సందర్భంగా ప్రతి ఏటా జాతీయ ఆంగ్లభాషా దినోత్సవం జరుపుకుంటాం.ఈ సందర్భంగా విద్యార్థులకు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు, చిత్రలేఖనం, ఆంగ్లభాషకు సంబంధించిన వివిధ నమూనాలను ఆంగ్ల భాష ఉపాధ్యాయులు రాధా, సరస్వతి, రమ, ఆధ్వర్యంలో (బోధనాభ్యాసన కృత్యాలను) విద్యార్థులు అద్భుతంగా తయారు చేసి ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీరజ మాట్లాడుతూ మాతృభాషతోపాటు, ఆంగ్ల భాషను కూడా అభ్యసిస్తే, విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తారని,విద్యార్థులు చేసిన ఇంగ్లీష్ భాష నమూనాలు అద్భుతంగా ఉన్నాయని,ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల సృజనాత్మకతను, వెలికి తీయవచ్చు అన్నారు.వివిధ అంశాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం రాజేశ్వర్, రఘుపతి, సుధాకర్ రెడ్డి, సురేందర్, చల్లా లక్ష్మణ్, భవాని, రమాదేవి, శ్రీవాణి,ఉమామహేశ్వరి,వెంకటేష్, సత్యనారాయణ, సిఆర్పి రమేష్, శ్రీకాంత్ ల పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ ఫిబ్రవరి 13 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
మెదక్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ నర్సాపూర్ రామాయంపేట తూప్రాన్ మున్సిపాలిటీల్లో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా జరిగాయన్నారు.మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను కలెక్టరేట్లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి ఎన్నికల పరిశీలకులు రవి కిరణ్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అదనపు కలెక్టర్ నగేష్ , ఆర్డీవో రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి డీఎస్పీ ప్రసన్న కుమార్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.






# పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**పాపన్నపేట,ఫిబ్రవరి,13, మెదక్ టుడే న్యూస్**భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని,ఏడుపాయల వనజాతర పెండింగ్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఏడుపాయల జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,భక్తులకు అసౌకర్య కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్,త్రాగునీరు,పార్కింగ్,సంస్కృతిక కార్యక్రమాలు, దర్శనం ఏర్పాట్లు, ఇతర పనులు పెండింగ్ లో ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈసంవత్సరం జాతరకు దాదాపు పది లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి జాతరను ప్రశాంతంగా ముగించాలన్నారు. అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆలయ ఈవో వీరేశం,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వర్గపోరు కొంప ముంచిందా గెలవాల్సిన సీట్లను కోల్పోయింది

**కామారెడ్డి ప్రతినిధి.**
కామారెడ్డి మున్సిపాలిటీలో హంగ్ ఏర్పడింది.అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో ఉన్న వర్గ పోరు హంగు ఏర్పాటుకు దారి తీసింది. కాంగ్రెస్ పార్టీ వర్గపోరు బిజెపి పార్టీకి కలిసి వచ్చింది.కామారెడ్డి ఎమ్మెల్యేగా వెంకటరమణారెడ్డి అన్ని తానే ప్రచారం చేశారు. ఆయన చేసిన ప్రచారం సామాన్యులను సైతం ఆలోచింపజేసింది. తెలంగాణ ఏర్పడ్డ నుంచి ఇప్పటి వరకు కామారెడ్డి పట్టణంలో బిజెపికి గట్టిపడుతుంది.అయితే సింగిల్ డిజిట్ కే పరిమితమైంది గతంలో 8 సభ్యులు బిజెపి కౌన్సిలర్గా గెలవగా ప్రస్తుతం 16 కు చేరింది.20 సభ్యులు కౌన్సిలర్గా గెలుస్తామనుకున్న బిజెపి 16 తో సరిపెట్టుకుంది. కాంగ్రెస్ పార్టీ బోల్తా పడింది అధికార కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి మున్సిపాలిటీ కైవసం చేసుకుంటుందని కాంగ్రెస్ నాయకులు భావించినప్పటికీ వర్గ పోరు కొంపముంచిందని పలువురు చర్చించుకుంటున్నారు. ఇటు బిజెపికి బీఆర్ఎస్ పార్టీకి లాభం చేకూర్చేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేశారు టిఆర్ఎస్ పార్టీకి 11 స్థానాలు దక్కాయి 3 స్థానాలు స్వతంత్ర అభ్యర్థి సభ్యులు గెలుపొందారు.కింగ్ మేకర్ గా భారత రాష్ట్ర సమితి ఏర్పడింది.భారత రాష్ట్ర సమితి పార్టీ సపోర్ట్ లేకుండా కామారెడ్డి మున్సిపలిటిని కైవసం చేసుకోవడం పార్టీలకు వీలు కాదు టిఆర్ఎస్ సహాయం తప్పనిసరి అయింది. కామారెడ్డి మున్సిపాలిటీపై మొదటిసారిగా బిజెపి జెండా ఎగురుతుందా ఏమైనా రాజకీయాలు జరుగుతాయా అనేది పలు అనుమానాలకు తావిస్తుంది.బిజెపి నాయకత్వం కాంగ్రెస్ నాయకత్వం బి ఆర్ ఎస్ నాయకత్వం హోరాహోరీ ప్రచారం నిర్వహించినప్పటికీ ఏ ఒక్కరికి పూర్తిస్థాయి మెజార్టీ లభించలేదు. కాంగ్రెస్ టిఆర్ఎస్ బలం తగ్గితే బిజెపి భాలమూ రెండింతలు పెరిగింది. కామారెడ్డి మున్సిపాలిటీ పై తొలిసారిగా బిజెపి జెండా ఎగురుతుందా అంటే అవుననే సంకేతాలు కనిపిస్తున్నాయి కామారెడ్డి మున్సిపాలిటీలో పాగా వేయాలని జనసేన పార్టీ 9 స్థానంలో పోటీ చేసింది జనసేన పార్టీ ఖాతా తెరవలేదు బిజెపి గెలవాల్సిన సీట్లలో జనసేన రూపంలో తగ్గాయి. సిపిఎం పార్టీ మూడు స్థానంలో పోటి చేసి ఖాతా తెరవలేదు. గెలిచే అభ్యర్థులకు గట్టి పోటీలు ఇచ్చింది. ఏది ఏమైనప్పటికీ కామారెడ్డి బల్దియా పై జెండా ఏ పార్టీ ఎగరవేస్తుందనేది రాజకీయాలు ఎలా మారుతాయి అనేది వేచి చూడాల్సి ఉంది




# బాన్సువాడ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం.



**బాన్సువాడ ప్రతినిధి.**
బాన్సువాడ మున్సిపాలిటీ చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. 19 వార్డులో గాను కాంగ్రెస్ 11 వార్డులలో స్పష్టమైన ఆదిత్యాన్ని సాధించింది. కాంగ్రెస్ పార్టీ 11,బి ఆర్ ఎస్ 3,బిజెపి 3,ఎంఐఎం 1, స్వతంత్ర 1,గెలుపొందారు దీనితో కాసుల విజయ బాలరాజ్ చైర్మన్గా పదవి బాధ్యతలు చేపట్టన్నారు.1 వార్డు నసీన్ బేగం( బి ఆర్ ఎస్) 2వార్డు జంగం రాజశేఖర్ (కాంగ్రెస్) 3వ వార్డు ఫకింగ్ (కాంగ్రెస్)4 వార్డు రుక్మిణి (కాంగ్రెస్)5వార్డు కాసుల విజయ బాలరాజ్ (కాంగ్రెస్) 6వార్డు అంజుమ్ బేగం (బి ఆర్ ఎస్)7వ వార్డ్ సామల మానస (బిజెపి)8వ వార్డు దొనకంటి శ్యామల (కాంగ్రెస్) 9 వ వార్డుపాశం ఆమని (బిజెపి)10 వార్డు ఎరుకల నగేష్ (కాంగ్రెస్)11వ వార్డు గడుముల లింగం (కాంగ్రెస్) 12వ వార్డు అంజా గౌడ్ (స్వతంత్ర) అభ్యర్థి 13వ వార్డు ఖాలేక్ (కాంగ్రెస్)14 వ వార్డు నార్ల వసంతానంద కిషోర్ (కాంగ్రెస్)15 వ వార్డు వాంకర రమేష్ (కాంగ్రెస్) 16వ వార్డు గజ్జల మహేష్ (బిజెపి) 17వ వార్డు పరాహనాస్ (ఎంఐఎం)18 వ వార్డు రేష్మ ఏజస్ (కాంగ్రెస్)19వ వార్డు ఎండి మక్బూల్ (బి ఆర్ ఎస్)

# పదో తరగతి విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి

**- విద్యాశాఖ ఆర్జేడీ సత్యనారాయణ రెడ్డి**

**నిజామాబాద్:**
వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలని వరంగల్ విద్యాశాఖ ప్రాంతీయ సంచాలకులు సత్యనారాయణ రెడ్డి విద్యార్థులకు సూచించారు.. శుక్రవారం ఆయన నిజామాబాద్ జిల్లాలోని పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం ఆర్జేడీ సత్యనారాయణ రెడ్డి ఎడపల్లి మండలంలోని జాన్కంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, అలాగే రెంజల్ మండలంలోని తాడ్బిలోలి జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన ఆయన, పరీక్షల సమయంలో పాటించాల్సిన మెళకువలను వివరించారు. పరీక్షలంటే భయం వదిలేసి, ప్రణాళికాబద్ధంగా చదవాలని, ఒత్తిడి తో ఉండకూడదని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి అర్థమయ్యే రీతిలో సిద్ధంచేసి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం జాన్కంపేట్ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. వంట గదులను చూసి, నాణ్యత విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ రుచికరమైన, పోషక విలువలు కలిగిన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# కాల్వలో జారిపడి వృద్ధురాలు మృతి

**బోధన్ ప్రతినిధి**
బట్టలుతుకుతూ ప్రమాదవశాత్తు కాల్వలో జారిపడి ఓ వృద్ధురాలు మృతి చెందిన విషాద ఘటన ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంప్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. ఘటన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన లాలవ్వ (70) అనే వృద్ధురాలు శుక్రవారం ఉదయం గ్రామ శివారులో ఉన్న నిజాంసాగర్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ వద్దకు బట్టలు ఉతికేందుకు వెళ్లింది. ఈ క్రమంలో బట్టలుతుకుతుండగా ఒక్కసారిగా కాలు జారి లోతైన కెనాల్ నీటిలో పడిపోయింది. ఇది గమనించిన స్థానికులు వెంటనే స్పందించి ఆమెను బయటకు తీశారు. తీవ్ర అస్వస్థతకు గురైన లాలవ్వను హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. లాలవ్వ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి

# సిరిసిల్లలో ఎగిరిన బీఆర్ఎస్ జెండా




**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి 13:** సిరిసిల్ల మున్సిపాలిటీని పార్టీ కైవసం చేసుకుంది. ఎక్కువ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. సిరిసిల్ల మున్సిపాలిటీలో మొత్తం 39 వార్డులు ఉండగా.. 27 వార్డులను బీఆర్ఎస్ దక్కించుకుంది. బీజేపీ 5 వార్డుల్లో, కాంగ్రెస్ 6 వార్డుల్లో విజయం సాధించింది. ఇండిపెండెంట్ అభ్యర్థి ఒక వార్డులో గెలుపొందారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది.

గెలుపొందిన అభ్యర్థులు...

1వ వార్డు: బీఆర్ఎస్ – బూర బాలరాజు
2వ వార్డు: బీఆర్ఎస్ – వేముల రాములు
3వ వార్డు: బీఆర్ఎస్ – జిందం కళా
4వ వార్డు: కాంగ్రెస్ – లాయక్ సుల్తానా
5వ వార్డు: బీఆర్ఎస్ – దార్నం అరుణ
6వ వార్డు: బీఆర్ఎస్ – దూడం రజని
7వ వార్డు: బీజేపీ – ఎర్రం వెంకట్రాజం
8వ వార్డు: బీఆర్ఎస్ – లింగంపల్లి భాగ్యలక్ష్మి
9వ వార్డు: బీఆర్ఎస్ – దొంతినేని కళ్యాణి
10వ వార్డు: ఇండిపెండెంట్ – బొల్గం వైష్ణవి
11వ వార్డు: బీజేపీ – మామిడాల మహేశ్
12వ వార్డు: బీఆర్ఎస్ – మొగిలి నాగరాజు
13వ వార్డు: బీఆర్ఎస్ – బుర్ర నారాయణ
14వ వార్డు: కాంగ్రెస్ – వెంగళ లీల
15వ వార్డు: బీఆర్ఎస్ – కూర లావణ్య
16వ వార్డు: బీఆర్ఎస్ – గుడ్ల శ్రీనివాస్
17వ వార్డు: బీఆర్ఎస్ – గుండ్లపల్లి నీరజ
18వ వార్డు: బీజేపీ – మేర్గు మంజుల
19వ వార్డు: కాంగ్రెస్ – బొద్దుగా శ్రీనివాస్
20వ వార్డు: బీఆర్ఎస్ – సాగాల హరిప్రసాద
21వ వార్డు: బీఆర్ఎస్ – ఎలుక వెంకటేశం
22వ వార్డు: కాంగ్రెస్ – ఎల్.గంగరాజు
23వ వార్డు: కాంగ్రెస్ – ఆడెపు చంద్రకళ
24వ వార్డు: బీఆర్ఎస్ – బుర్ర మల్లికార్జున్
25వ వార్డు: బీఆర్ఎస్ – బింగి రాంబాబు
26వ వార్డు: బీఆర్ఎస్ – నెల్లుట్ల నరేశ్
28వ వార్డు: బీఆర్ఎస్ – అడిశర్ల రూపా
29వ వార్డు: బీఆర్ఎస్ – గెంట్యాల శ్యామల
30వ వార్డు: బీఆర్ఎస్ – మంచె రేణుక
31వ వార్డు: బీఆర్ఎస్ – పాశికంటి రమ్య
32వ వార్డు: కాంగ్రెస్ – కూరపాటి శ్రీశైలం
33వ వార్డు: బీజేపీ – కొండ వర్షిణి
35వ వార్డు: బీఆర్ఎస్ – బత్తుల రమేశ్
36వ వార్డు: బీఆర్ఎస్ – కల్లూరి రేణుక
37వ వార్డు: బీజేపీ – ఊరగొండ లక్ష్మి
38వ వార్డు: బీఆర్ఎస్ – రిక్కుమల్లె రజిత

# వడ్డేపల్లిలో ఫార్వర్డ్ బ్లాక్ – నేరేడుచర్లలో జనసేన జయకేతనం

**వడ్డేపల్లి :** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీలో ఫార్వర్డ్ బ్లాక్ విజయం సాధించింది. మొత్తం పది వార్డుల్లో 8 చోట్ల ఫార్వర్డ్ బ్లాక్ తరపున బరిలోకి దిగిన అభ్యర్థులు జయకేతనం ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ ఒక్కో స్థానాన్ని గెలుచుకున్నాయి.జనసేన పార్టీ గెలుపు : సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో జనసేన పార్టీ అభ్యర్థి జయకేతనం ఎగురవేశారు. మొత్తం 15 స్థానాలకు గానూ 9 వార్డుల్లో కాంగ్రెస్, 5 వార్డుల్లో బీఆర్ఎస్ విజయం సాదించగా, ఒక వార్డును జనసేన పార్టీ దక్కించుకుంది.

ట్రాన్స్‌జెండర్ విజయం : మరోవైపు నల్గొండ జిల్లా చిట్యాలలో ఆసక్తికరమైన ఫలితం వచ్చింది. సమాజంలో కాస్త చిన్నచూపునకు గురయ్యే ట్రాన్స్‌జెండర్ల నుంచి ఓ అభ్యర్థి మున్సిపల్ పోరులో తలపడి గెలిచారు. చిట్యాల మున్సిపాలిటిలోని ఒకటో వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా నిలిచిన సుధాకర్ అలియాస్ కావేరి విజయం సాధించారు. స్వతంత్ర అభ్యర్థి కావేరి 101 ఓట్లతో గెలుపొందారు. తనపై నమ్మకం ఉంచిన గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన కావేరి ప్రజాసమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు."నాకు మాటల్లో చెప్పలేనంత ఆనందంగా ఉంది. మా ఊరి ప్రజలు నాపై నమ్మకం ఉంచి గెలిపించినందుకు సంతోషంగా ఉన్నాను. నేను ఎప్పటికీ వాళ్లకు రుణపడి ఉం టాను. వాళ్లకు ఎటువంటి సమస్య వచ్చిన ముందుండి ఆ సమ స్యను పరిష్కరిస్తాను. నన్ను 101 ఓట్ల మెజార్టీతో గెలిపించిన ఒకటో వార్డు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. "– సుధాకర్ అలియాస్ కావేరి, విజయం సాధించిన ట్రాన్స్‌జెం డర్‌మధిరలో ఖాతా తెరిచిన టీడీపీ : ఖమ్మం జిల్లా మధిర 10వ వార్డులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బోడేపూడి రేవతి విజయం సాధించారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పెదపూడి సుధాకర్‌పై ఆమె విజయం సాధించారు.రామాయంపేటలో భార్యాభర్తల గెలుపు : సంగారెడ్డి జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ 24, 26 వార్డుల నుంచి పోటీ చేసిన భార్యాభర్తలైన కాంగ్రెస్ అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు.



## క్యాంపు రాజకీయాలు షురూ !

# అభ్యర్థులకు ఎస్ఈసీ హెచ్చరికలు జారీ

పురపోరులో క్యాంపు రాజకీయాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం అప్రమత్తమైంది. కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లాల ఎన్నికల అధికారులకు ఎస్ఈసీ మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ నెల 16న ఛైర్‌పర్సన్లు, మేయర్ల ఎన్నిక పూర్తయ్యే ఎన్నికల కోడ్ అమల్లోనే ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ముగ్గురికి మించి కలిసి ఉండరాదని, ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా బస్సుల్లో వెళ్లరాదని తెలిపింది. ఎన్నికైన కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ఎన్నికల నియమావళికి కట్టుబడి ఉంటామని డిక్లరేషన్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది.ఇండిపెండెంట్లకు, ఇతర పార్టీల అభ్యర్థులకు గాలం : తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. ఫలితాలు వెలువడుతున్నాయి. దీంతో మున్సిపల్ ఎన్నికల్లో క్యాంపు రాజకీయాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం అప్రమత్తమైంది. ఎన్నికైన కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ఈ నెల 16వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 12.30 గంటలకు మున్సిపాల్టీల్లో ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్, కార్పొరేషన్లలో మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక జరగనుంది. దీంతో క్యాంపు రాజకీయాలు జోరుగా సాగుతున్నాయి. విజేతలను ఆయా పార్టీలు వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు. కౌన్సిలర్లు, కార్పొరేటర్లు చేజారకుండా రాజకీయ పార్టీలు జాగ్రత్త పడుతున్నాయి. పలు చోట్ల ఇండిపెండెంట్లకు, ఇతర పార్టీల అభ్యర్థులకు గాలం వేస్తున్నారు.విజేతలు డిక్లరేషన్ ఇవ్వాలి : ఈ పరిస్థితులపై అప్రమత్తమైన తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లాల ఎన్నికల అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసింది. నిఘా, తనిఖీల బృందాలను మరింత అప్రమత్తం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 16న ఛైర్‌పర్సన్లు, మేయర్ల ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని ఎస్ఈసీ స్పష్టం చేసింది. ఎన్నిక ధ్రువపత్రం స్వయంగా విజేతలకే అందచేయాలని తెలిపింది. ఎన్నికల కోడ్‌కు కట్టుబడి ఉంటామని విజేతలు డిక్లరేషన్ ఇవ్వాలని ఆదేశించింది. డిక్లరేషన్ నమూనాను ఎన్నికల అధికారులకు ఎస్ఈసీ పంపించిందికోడ్ ఉల్లంఘిస్తే విజేతలపై చర్యలు : బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ అమలులో ఉంటుందని ముగ్గురికి మించి గుంపుగా ఉండరాదని రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది. ముందస్తు అనుమతి లేకుండా ఎన్నికల కోడ్ ఉల్లంఘించేలా ప్రైవేట్, టూరిస్టు బస్సుల్లో వెళ్లవద్దని పేర్కొంది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన విజేతలు, పార్టీలకు వెంటనే నోటీసు ఇవ్వాలని జిల్లాల అధికారులను ఎస్ఈసీ ఆదేశించింది. కోడ్ ఉల్లంఘిస్తే డిక్లరేషన్, ఎన్నికల నిబంధనల మేరకు విజేతలపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. నివేదికలు పంపించాలని ఎస్ఈసీ తెలిపింది.




## నా భార్య గెలుపు పవన్ కళ్యాణ్‌కు ఇదే నా గిఫ్ట్: నాగేశ్వరరావు



**నల్గొండ, ఫిబ్రవరి 13:** ఉమ్మడి నల్గొండ జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ ఎన్నికల్లో 14వ వార్డును జనసేన పార్టీ( సొంతం చేసుకుంది. 60 ఓట్ల మెజార్టీతో జనసేన అభ్యర్థి విజయ లక్ష్మి( గెలుపొందారు. ఆమె విజయంపై భర్త నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈరోజు తన జీవితంలో మర్చిపోలేని రోజన్నారు. ఈ గెలుపు జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు గిఫ్ట్ అని అన్నారు. జనసేన అడుగులు తెలంగాణలో పడాలన్న జనసేనాని కోరికకు తామిస్తున్న బహుమతి ఇదేనని ఆయన చెప్పుకొచ్చారు.గ్రూప్ 2కు ప్రిపేర్ అవుతున్న తన భార్యను ఒప్పించి మరీ ఎన్నికల్లో నిలబెట్టానని.. తమ కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందన్నారు. తెలంగాణలో జనసేన గెలుపు ఆశ్చర్యంగా ఉన్నప్పటికీ.. దాని వెనక తమ కష్టం ఉందని చెప్పారు. తెలంగాణలో పవన్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతర పోరాటం చేసినట్లు తెలిపారు. తన భార్యను గెలిపించినందుకు నేరేడుచర్ల ప్రజానీకానికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు నాగేశ్వరరావు. మరోవైపు.. మంచిర్యాల కార్పొరేషన్ 34 డివిజన్ జనసేన అభ్యర్థి సాగర్ కూడా విజయం సాధించారు.

## జనగామ మున్సిపల్‌లో హంగ్ – ఛైర్మన్ పదవి ఇస్తేనే మద్దతిస్తా : స్వతంత్ర అభ్యర్థి




**జనగామ :** మున్సిపాలిటీ ఫలితాల్లో హైడ్రామా చోటు చేసుకుంది. మొత్తం 30 వార్డుల్లో ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్?ఎస్? 13 వార్డుల చొప్పున సమానంగా గెలుచుకున్నారు. స్వతంత్రులు 2, ఇతరులు రెండు చొప్పున సత్తా చాటారు. దీంతో స్వతంత్ర అభ్యర్థులను తీసుకువెళ్లేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పోటా పోటీగా మోహరించడంతో ఇరు పక్షాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో ఇరు పక్షాలను పోలీసులు చెదరగొట్టారు. తనకు ఛైర్మన్ పదవి ఇస్తేనే ఏ పార్టీకైనా మద్దతు తెలుపుతానని స్వతంత్ర అభ్యర్థి మారబోయిన పాండు తెలిపారు."నలుగురు అభ్యర్థులం స్వతంత్రంగా గెలిచాం కనుక కూర్చొని ఆలోచన చేసి మున్సిపల్ ఛైర్మన్?పై నిర్ణయం తెలియచేస్తాం. క్యాంపు రాజకీయాలంటే ఇక్కడ ఎవరికి మెజార్టీ రాలేదు. ఇప్పుడు ఇండిపెండెంట్లే అత్యంత కీలకం. తుది నిర్ణయం మాదే ఉంటుంది. ఛైర్మన్? పీఠం కచ్చితంగా అడుగుతాం. అందులో తప్పేముంది. ఈరోజు మున్సిపల్? ఎన్నికల్లో నన్ను గెలిపించిన నా వార్డు ప్రజలందరికీ పాదాభివందనాలు. నేను అధికార పార్టీకి ప్రతిపక్ష పార్టీలకు గుణపాఠం చెప్పి ప్రజలు నాకు ఈ విజయాన్ని అందించారు. వారికి ఏవైతే హామీలు ఇచ్చానో అవి నెరవేర్చుతూ ఇంకా ముందుకు సాగుతాననే విశ్వాసం ఉంది" –మారబోయిన రవి, మున్సిపల్? ఎన్నికల్లో గెలిచిన స్వతంత్ర అభ్యర్థి

## బీఆర్ఎస్ గెలిచినా కాంగ్రెస్ అభ్యర్థికి గెలుపు పత్రం నల్లగొండలో ఉద్రిక్తత



**నల్లగొండ :** నల్లగొండ కౌంటింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొన్నది. 14వ వార్డులో బీఆరెస్ అభ్యర్థి గెలిచినా కాంగ్రెస్ అభ్యర్థి గెలిచినట్లుగా అధికారులు ధ్రువీకరణ పత్రం ఇచ్చారు. దాంతో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకుని బీఆర్ఎస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో కౌంటింగ్ కేంద్రం వద్దకు చేరుకున్నారు.మాజీ ఎమ్మెల్యే కంచర్ల కౌంటింగ్ కేంద్రంలోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. కానీ పోలీసులు అడ్డుకున్నారు. దాంతో పోలీసులను తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. చివరికి నిరసనకారులను చెదరగొట్టేందుక పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు.

## మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ కైవసం



**మంచిర్యాల :** తెలంగాణలోని 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. అత్యధిక కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను హస్తగతం చేసుకునే దిశగా అధికార కాంగ్రెస్ పార్టీ దూసుకుపోతోంది. మధ్యాహ్నం 3.30 గంటల వరకు వెలువడిన ఫలితాలను పరిగణలోకి తీసుకుంటే కాంగ్రెస్ అత్యధిక కార్పొరేషన్ల ను హస్తగతం చేసుకునే అవకాశముంది. మంచిర్యాల కార్పొరేషన్‌ను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మంచిర్యాలతో పాటు నల్గొండ, మహబూబ్ నగర్, రామగుండం కార్పొరేషన్లలోనూ కాంగ్రెస్ హవా కొనసాగుతోంది. మంచిర్యాలలోని మొత్తం 60 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ ఏకంగా 44 డివిజన్లను కైవసం చేసుకుంది. బీఆర్ఎస్ 08, బీజేపీ 04 స్థానాలకు పరిమితం కాగా.. ఇతరులు 04 డివిజన్‌ను సొంతం చేసుకున్నారు.మరో మూడు కార్పొరేషన్లలో ఇలా.నల్గొండ కార్పొరేషన్‌లో 48 డివిజన్లలో 45 డివిజన్ల ఫలితాలు వెలువగా.. కాంగ్రెస్ 26 చోట్ల విజయం సాధించింది. బీఆర్ఎస్ 8, బీజేపీ 4 స్థానాలకు పరిమితమయ్యింది. 7 స్థానాల్లో ఇతరులు గెలుపొందారు.మహబూబ్‌నగర్‌లోని 60 డివిజన్లలో 22 డివిజన్ల ఫలితాలు వెలువడగా.. కాంగ్రెస్ పార్టీ 12 స్థానాలను హస్తగతం చేసుకుంది. బీఆర్ఎస్, బీజేపీ తలా 4 డివిజన్లు సొంతం చేసుకున్నాయి. ఇతరులు 2 డివిజన్లు సాధించారు.రామగుండంలోని మొత్తం 60 డివిజన్లలో 53 డివిజన్ల ఫలితాలు వెలువడ్డాయి. కాంగ్రెస్ 35 చోట్ల గెలుపొంది స్పష్టమైన మెజార్టీని సాధించింది. బీఆర్ఎస్ 13, బీజేపీ 1, ఇతరులు 4 స్థానాలు సొంతం చేసుకున్నారు.

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY
తెలుగు దిన పత్రిక...
శనివారం, 14 ఫిబ్రవరి 2026

# ఆంధ్రా వీరప్పన్‌కు అల్జీమర్స్ సోకినట్లుంది - కనపర్తి శ్రీనివాసరావు

**గుంటూరు:** ధ్రా వీరప్పన్‌గా పేరుగాంచిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అల్జీమర్స్ వ్యాధి సోకినట్లుందని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావ ఎద్దేవా చేశారు. పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మాజీ మంత్రుల ఇళ్లపై దాడులు చేయడం తానెన్నడూ చూడలేదని పెద్దిరెడ్డి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. అప్పటి ప్రతిపక్షనేత చంద్రబాబు ఇంటిపైనా, ఎన్టీఆర్ భవన్‌పైనా దాడిచేసి తీవ్రంగా గాయపరిచింది వైసీపీ గూండాలు కాదా అని ప్రశ్నించారు.రాష్ట్రంలో దాడుల సంస్కృతికి శ్రీకారం చుట్టింది జగన్ రెడ్డేనని మండిపడ్డారు. జగన్ ప్రాపకం కోసం అంబటి ఎప్పుడెప్పుడు అరెస్టవుదామా అని తహతహలాడిపోయారన్నారు. అంబటి కుమార్తె కూడా ఆయనలా అబద్ధాలను అవలీలగా వల్లే వేస్తోందని విమర్శించారు. అంబటికి కుటుంబసభ్యులు బూతులు మాట్లాడకుండా హితబోధ చేయాలని, లేకుంటే ఈసారి బడితె పూజ తప్పదని కనపర్తి హెచ్చరించారు.

# జగన్‌కు కొత్త బిరుదిచ్చిన సోమిరెడ్డి.!



**అమరావతి, ఫిబ్రవరి 13 :** ఏపీ అసెంబ్లీలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై( మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ( సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ రెడ్డిని 'మర్చంట్ ఆఫ్ డెత్' అంటూ అభివర్ణించారు. జగన్ మోహన్ రెడ్డికి విధ్వంసం, రాజకీయాలంటే ఇష్టమని ఎద్దేవా చేశారు. డిక్కీలో శవాన్ని వేసుకుని వచ్చిన తన ఎమ్మెల్సీ భుజాన్నే తట్టి జగన్ అభినందిస్తారని దెప్పిపొడిచారు.తన ర్యాలీలోనే కార్యకర్తలు చనిపోతే కనీసం పరామర్శకు పోరని సోమిరెడ్డి విమర్శించారు. బూతులు తిట్టిన వారిని పరామర్శిస్తారని, ర్యాలీలు చేపడతారని.. ఆ ర్యాలీల్లో ఒకరో ఇద్దరినో చనిపోయేలా చేస్తారని.. అందుకే జగన్‌ను 'మర్చంట్ ఆఫ్ డెత్' అని అంటానని చెప్పారు. శవరాజకీయాలు చేసేందుకే జగన్ రాజకీయ పార్టీని స్థాపించారని విమర్శించారు. ప్రత్యర్థి పార్టీలకు చెందిన నేతల తల్లులను, తండ్రులను దూషించిన నేతలను ఆయన కనీసం కట్టడి చేయలేకపోయారని ఫైర్ అయ్యారు. తల్లిదండ్రులను దూషించిన వారిని శిక్షించేలా ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.


# లోకేశ్, బుచ్చయ్య చౌదరి సరదా ముచ్చట..



## ఏపీ అసెంబ్లీలో నవ్వుల వాతావరణం.!

**అమరావతి, ఫిబ్రవరి 13 :** ఏపీ అసెంబ్లీ సమావేశాలు మూడోరోజు ప్రారంభమయ్యాయి. శుక్రవారం సభలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం రాజమహేంద్రవరం రూరల్ సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆప్యాయంగా చమత్కరించారు. బుచ్చయ్య తాత అంటూ ఆప్యాయంగా పలకరించారు. లాబీల్లో బుచ్చయ్య ను ఆలింగనం చేసుకొని సరదాగా కబుర్లు చెప్పుకున్నారు.పక్కనే ఉన్న మీడియా ప్రతినిధులకు చూపించి ఆయన కళ్లజోడు గోల్డ్, వాచ్ గోల్డ్, రింగ్ గోల్డ్, ఫోన్ గోల్డ్, పెన్ గోల్డ్ అంటూ ఛలోక్తులు విసిరారు. మనిషి కూడా గోల్డ్ అంటూ కితాబిచ్చారు. కానీ ఆయన వేసుకున్న షర్ట్ మాత్రం పూర్తి స్టైలిష్ షర్ట్ అని చమత్కరించారు. ఈలోపు వెనుక నుంచి మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పందిస్తూ.. ' రాజకీయాల్లో బుచ్చయ్య గారు ఓల్డ్' అంటూ చమత్కరించారు. దీంతో లోకేశ్ పక్కనే ఉన్న ఎమ్మెల్యేలు, ఎమట?ల్సీల ముఖాల్లో నవ్వులు విరబూశాయి. ఈ క్రమంలో లాబీల్లో కాసేపు సందడి వాతావరణం నెలకొంది.

# ఏసీబీకి చిక్కిన డీటీ రూ.10 వేలు



## లంచం తీసుకుంటు పట్టివేత

**అమరావతి :** మసీదుకు చెందిన భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు లంచం తీసుకున్న డిప్యూటీ తహసీల్దార్‌ను ఏసీబీ అధికారులు ( రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏపీలోని కడప జిల్లా పులివెందుల( ఆర్డీవో కార్యాలయంలో డీటీగా పనిచేస్తున్న నాగేంద్రప్రసాద్ రూ.10 వేలు తీసుకుంటుండగా దాడి చేసి పట్టుకున్నారు.చక్రాయపేట మండలం కుమారకాల్వ గ్రామంలో మసీదుకు చెందిన 36 ఎకరాల భూమి ఉంది. ఈ భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మసీదు కమిటీ సభ్యులు అధికారులను సంప్రదించడంతో డీటీ లంచం డిమాండ్ చేశారు. బాధితుడు కరీముల్లా ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో వుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో

# మహిళలంటే వైసీపీ నేతలకు గౌరవం లేదు జగన్ అండ్ కోపై లోకేశ్ ధ్వజం

**అమరావతి, ఫిబ్రవరి 13 :** ఆంధ్రప్రదేశ్ శాసనసభ, మండలిలో (శుక్రవారం) టీడీపీ, వైసీపీ నేతల మధ్య మాటల యుద్ధం రాజుకుంది. ఏపీ అసెంబ్లీ, మండలిలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగంపై పెట్టిన తీర్మానంపై చర్చించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యలపై శాసన మండలిలో దుమారం రాజుకుంది. అంబటి రాంబాబు వ్యాఖ్యలపై ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి తల్లిని అంబటి రాంబాబు అవమానించారని లోకేశ్ ధ్వజమెత్తారు. ఈ విషయంలో ఆయనని వదలిపెట్టేది లేదని అన్నారు. సీఎం తల్లిని దారుణంగా అవమానిస్తే అది చిన్నమాట అవుతుందా? అని నిలదీశారు. అయితే, మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతుండగా.. విపక్షనేత బొత్స సత్యనారాయణ పలుమార్లు అడ్డుతగిలారు.మహిళలను గౌరవించాలి.వైసీపీ నేతలు అంబటి రాంబాబును, ఆయన వ్యాఖ్యలను ప్రోత్సహిస్తే ఎలాగని ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ ప్రశ్నల వర్షం కురిపించారు. సొంత తల్లి, చెల్లిని గౌరవించడం వైసీపీ నేతలకు చేత కాదన్నారు. మహిళలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మహిళలను గౌరవించే సంస్కృతి వైసీపీకి లేదని, కూటమి ప్రభుత్వానికి ఉందని స్పష్టం చేశారు. జగన్ తల్లి, చెల్లి అయినా, ఇంకే మహిళ జోలికి వెళ్లినా తాము ఊరుకోమని హెచ్చరించారు. బెంగళూరులో ఉన్న జగన్.. అంబటి రాంబాబు ఏదో రెండు చిన్న మాటలు అన్నారని ఎలా అంటున్నారని ఫైర్ అయ్యారు



లోకేశ్. సీఎం తల్లిని దారుణంగా అవమానిస్తే అది ఏదో రెండు చిన్నమాటలా? అని దుయ్యబట్టారు. మహిళలంటే వైసీపీ నేతలకు గౌరవం లేదని మండిపడ్డారు. అంబటి రాంబాబు చేసిన స్టేట్‌మెంట్ కరెక్టా, తప్పా స్పష్టం చేయాలని బొత్స సత్యనారాయణని డిమాండ్ చేశారు.అంబటి రాంబాబుపై దాడి చేయడం దుర్మార్గం: బొత్స సత్యనారాయణఇదే అంశంపై వైసీపీ నేత బొత్స సత్యనారాయణ స్పందిస్తూ.. అంబటి రాంబాబుపై దాడి చేయడం దుర్మార్గమని అన్నారు. అంబటి రాంబాబును కించపరిచేలా మాట్లాడటంతోనే అంబటి అలా మాట్లాడారని చెప్పుకొచ్చారు. విజ్ఞత కలిగిన వ్యక్తి కాబట్టే తప్పుగా మాట్లాడిన తన మాటలు వెనక్కి తీసుకుంటున్నట్లు వెంటనే తెలిపారని అన్నారు. చేసిన తప్పును క్షమించాలని అంబటి రాంబాబు కోరారని ప్రస్తావించారు. అలాంటి వ్యక్తిపై దాడులు చేయడం ప్రజాస్వామ్యంలో మంచిపద్ధతేనా అని ప్రశ్నించారు. మరో వైసీపీ నేత ఇంటిపై పెట్రోల్ బాంబులు వేయడం సరైనదేనా అంటూ నిలదీశారు. తప్పు ఎవరు చేసినా తప్పు తప్పే... సమర్థించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అప్పుడు ఉన్న పరిస్థితుల్లో మాట్లాడానని క్షమించాలని అంబటి కోరారని అన్నారు. క్షమాపణలు చెప్పినా అంబటిని వేధిస్తున్నారని, చేసిన దానికి భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు.ఆధారాల ఇస్తే చర్యలు తీసుకుంటాం: మంత్రి వంగలపూడి అనిత అంబటి రాంబాబు తల్లి గురించి ఎవరు మాట్లాడారో బొత్స సత్యనారాయణ చెప్పాలని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత సభలో డిమాండ్ చేశారు. అంబటిని దూషిస్తూ ఎవరైనా మాట్లాడినట్లు ఆధారాలు ఇస్తే చర్యలు తీసుకుంటామని చెప్పుకొచ్చారు. రెచ్చగొట్టేలా ఆయన దారుణంగా మాట్లాడారని ధ్వజమెత్తారు. తన కుక్కను కూడా టచ్ చేయలేరని, ఏ పోలీసు వస్తారో రానివ్వండి అంటూ అంబటి సవాల్ చేశారని ప్రస్తావించారు. తల్లి, చెల్లి గురించి రెచ్చగొట్టేలా మాట్లాడిన వ్యక్తిని పెద్దల సభలో వెనకేసుకొస్తారా? అని ప్రశ్నించారు. అంబటిని వెనకేసుకుని వచ్చేందుకు వైసీపీ సభ్యులకు కనీసం సెన్స్ ఉందా? అని నిలదీశారు.. కాగా, అధికార, ప్రతిపక్ష నేతల మధ్య వాగ్వాదంతో శాసన మండలి కాసేపు వాయిదా పడింది..

# జగన్ హయాంలో అసెంబ్లీని బూతుల అడ్డాగా మార్చారు సీఎం చంద్రబాబు ధ్వజం

**అమరావతి, ఫిబ్రవరి 13:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలోని ఐదేళ్లు జరిగింది మామూలు విధ్వంసం కాదని ఆరోపించారు. తనలాంటి వాళ్లు ఎంతో మంది నాడు కన్నీళ్లు పెట్టుకున్నారంటే వైసీపీ పాలన ఎలా సాగిందో అర్థం చేసుకోవచ్చున్నారు సీఎం. శుక్రవారం ఏపీ అసెంబ్లీలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. చట్టసభ అనేది ప్రజా దేవాలయమన్నారు. ఇటీవల విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించామని తెలిపారు. సభలోని సభ్యులకంటే.. మాక్ అసెంబ్లీలోని విద్యార్థులే చక్కగా ప్రసంగించారని కొనియాడారు. ఒకప్పుడు ఈ అసెంబ్లీ అనుచిత వ్యాఖ్యలకు నమూనాగా ఉండేదన్నారు. అసెంబ్లీలో తనకు జరిగిన అవమానానికి నాడు కన్నీళ్లు పెట్టుకోవాల్సి వచ్చిందన్నారు. 2019–2024 మధ్య తనలా కన్నీళ్లు పెట్టుకున్న వారెందరో ఉన్నారని ప్రస్తావించారాయన.20 నెలల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు..కూటమి ప్రభుత్వ హయాంలో 20 నెలల్లో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని చంద్రబాబు పేర్కొన్నారు. రాజధాని కోసం 29 వేల మంది రైతులు.. 33 వేల ఎకరాలు ఇచ్చారని తెలిపారు. భూములిచ్చిన రైతులకు మనం ఒక్క పైసా కూడా ఇవ్వలేదన్నారు. అభివృద్ధి చేసి ప్లాట్లు ఇస్తామని చెప్పామని తెలిపారు. నోటీసులివ్వకుండా నన్ను అరెస్ట్ చేశారని ఆవేదన



వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్ విశాఖ పర్యటనకు వెళ్తే అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. నాడు మమ్మల్ని అడ్డుకున్న వాళ్లు.. నేడు నీతులు చెబుతున్నారని విమర్శించారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం టీడీపీ, జనసేన, బీజేపీ కలిశాయని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే పొత్తు పెట్టుకున్నామని స్పష్టం చేశారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తుంటారని.. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటామన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో తమను గెలిపించారని తెలిపారు.పెన్షన్ల కోసం రూ.34 వేల కోట్లు ఖర్చు..పెన్షన్ల కోసం ఏటా రూ.34 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. దేశంలో ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం ఏదీ లేదని చెప్పుకొచ్చారు. ఈ ఏడాదిలో 1,000 ఏసీ బస్సులను తీసుకొస్తున్నామన్నారు. 20 నెలల్లో ఇంత చేయగలిగామా.! అని ఆశ్చర్యపోయేలా అందరూ సహకరించారని తెలిపారు. విభజన జరిగడం వల్ల రాష్ట్రానికి కొంత మేర నష్టం వాటిల్లిందని ప్రస్తావించారు. నాడు ఏ వైపూ తాను సపోర్టు చేయకుండా తటస్థంగా ఉన్నానని వివరించారు. 2014–2019 మధ్య ఏడాదిలోనే అసెంబ్లీ కట్టామని.. ఇక్కడ అసెంబ్లీ రావడానికి కారణం 29వేల మంది రైతులు 33 వేల ఎకారాల భూమిని ఇచ్చారని తెలిపారు. వారికి పైసా కూడా ఇవ్వలేకపోయామన్నారు. అయితే అదే టెంపో కంటిన్యూ అయి ఉంటే రికవర్ అయ్యేవాళ్లమని చెప్పుకొచ్చారు7 శ్వేతపత్రాలు ఇచ్చాం..నాడు ముగ్గురు కలిసి పోటీ చేశామని.. కేంద్రం కూడా భాధ్యత తీసుకోవాల్సి వచ్చిందని సీఎం పేర్కొన్నారు. 'రాష్ట్రంలో వైసీపీ హయాంలోని విధ్వంసంపై 7 శ్వేతపత్రాలు ఇచ్చాం. సంక్షేమంలో ఎవ్వరూ ఊహించని విధంగా ప్రపంచంలోనే అతిపెద్ద డీబీటీ ప్రోగ్రాం చేస్తున్నాం. రూ.2700 కోట్లు నెలకు ఈ పథకం కింద ఇస్తున్నాం. బకాయిలు కూడా ఇచ్చాం. పిల్లలందరికి తల్లికి వందనం పథకం కింద రూ.10,700 కోట్లు ఇచ్చాం. స్త్రీశక్తి ద్వారా సుమారు 443 కోట్ల మంది ప్రయాణం చేశారు. ఈ విషయంలో ఆర్టీసీని అభినందిస్తున్నా. ఈ ప్రోగ్రాం సక్సెస్ మాత్రమే కాదు.. ప్రభుత్వానికీ మంచి పేరు తెచ్చింది. త్వరలో మరో వెయ్యి ఏసీ బస్సులు తెస్తాం. మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేల నగదును రైతుల అకౌంట్లలో వేస్తాం. అన్ని నియోజకవర్గాల్లో అన్నా క్యాంటీన్లను ఏచేస్తున్నాం' అని చంద్రబాబు పేర్కొన్నారు.

# సాగరమాల ద్వారా మత్స్యకారులకు న్యాయం

**అమరావతి, ఫిబ్రవరి 13 :** ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో మూడోరోజు ప్రశ్నోత్తరాల కార్యక్రమం కొనసాగుతోంది. పెందుర్తి నియోజకవర్గంలో మినీ జెట్టి నిర్మాణంపై పంచకర్ల రమేశ్ బాబు ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమాధానం ఇచ్చారు. జువలదిన్నె, మచిలీపట్నం వంటి ఫిషింగ్ హర్బర్‌ల నిర్మాణాలు తుది దశలో ఉన్నాయని వివరించారు. పనులు లేని సమయంలో రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచి పని కల్పించామన్నారు. విశాఖపట్నం హర్బర్ చాలా దారణంగా తయారైందని అన్నారు. విశాఖపట్నం పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో అధునాతన పనులు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. సాగరమాల కార్యక్రమం ద్వారా



మత్స్యకారులను న్యాయం చేస్తామన్నారు. కాకినాడ ఫిషింగ్ హర్బర్‌ను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ముత్యాలమ్మపాలెం జెట్టి నిర్మాణానికి సరైనదని ప్రభుత్వం రిపోర్టు కూడా ఇచ్చిందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.వి తంతు పెన్షన్లపై త్వరలో నిర్ణయం: మంత్రి శ్రీనివాస్‌అలాగే.. పెన్షన్లకు సంబంధించి అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా.. ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పలు ప్రశ్నలు సంధించారు. 2024 తర్వాత పలువురికి వితంతు పెన్షన్లు రావడం లేదని ప్రశ్నించారు. ధర్మరాజు అడిగిన ప్రశ్నకు ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జవాబిచ్చారు. త్వరలోనే వితంతు పెన్షన్‌లు ఇవ్వడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పుకొచ్చారు. ఇప్పటికే ఈ పెన్షన్లకు సంబంధించి సీఎం చంద్రబాబుతో చర్చించామని, త్వరలో నిర్ణయం తీసుకుంటామని మంత్రి శ్రీనివాస్ పేర్కొన్నారు.

# శ్రీకాళహస్తిలో గిరి ప్రదక్షిణను ప్రారంభించిన పవన్ కల్యాణ్


**తిరుపతి, ఫిబ్రవరి 13 :** వారసత్వం, కళాసంపద, ధర్మ పరిరక్షణ.. ఆలయాల చుట్టూనే ఉందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్() వ్యాఖ్యానించారు. నాగరికతకు ఆలయాలు చిహ్నాలని పేర్కొన్నారు. శ్రీకాళహస్తిలో గిరి ప్రదక్షిణను శుక్రవారం వర్చువల్‌గా ప్రారంభించారు డిప్యూటీ సీఎం. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. శ్రీకాళహస్తి ఆలయ దర్శనానికి త్వరలోనే తప్పకుండా వస్తానన్నారు. జగన్ హయాంలో పలు ఆలయాల్లో అపచరాలు చాలా జరిగాయని ఈ సందర్భంగా ప్రస్తావించారాయన.వైసీపీ హయాంలో పాలకమండళ్లు వారి విధులను సరిగ్గా నిర్వహించి ఉంటే తిరుమలతో పాటు ఆలయాల చుట్టూ ఇన్ని అపచారాలు జరిగేవి కాదని పవన్ తెలిపారు. రాజకీయాలకు తావు లేకుండా దేవుడికి కృతజ్ఞత పూర్వకంగా పాలకమండళ్లు పని చేయాలని సూచించారు. 22 కిలోమీటర్ల గిరి ప్రదక్షిణకు రూ.10 కోట్ల రూపాయలు వెచ్చించామని తెలిపారు. ప్రతి ఒక్క భక్తునికీ ఈ గిరి ప్రదక్షిణతో ద్వారా కైలాసగిరి ప్రదక్షిణ చేసిన ఫలతం దక్కాలన్నారు. 22 ప్రధాన



ఆలయాలతో పాటు అనేక ఆలయాలకు వెళ్లే రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని పవన్ పేర్కొన్నారు.గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపిన డిప్యూటీ సీఎం పవన్.అసెంబ్లీలో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొని గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కేంద్ర బడ్జెట్‌పై చర్చలు కొనసాగాయి. 5 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను మోసుకెళ్లే బడ్జెట్ ఇదని చెప్పుకొచ్చారు. అపార అనుభవంతో గత ప్రభుత్వ వారసత్వ సమస్యలను సీఎం చంద్రబాబు పరిష్కరిస్తున్నారని చెప్పుకొచ్చారు. మరో మూడు నెలల్లో కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తిచేసుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ప్రశంసించారు. 'నీలో సాహసం ఉంటే దేశం అంధకారంలో ఉంటుందా...' అని కవి శేషేంద్ర చెప్పిన కవితను. మోదీని ఉద్దేశించి కొనియాడారు పవన్ కల్యాణ్. ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతాం: మంత్రి ఆనంసంక్షేమ ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాదని ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతామని.. ఇందుకోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని ఏపీ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. 15,016 ఆలయాలకు పాలకమండళ్లను వేయాల్సి ఉందని తెలిపారు. ఇప్పటికే సుమారు వెయ్యి ఆలయాలకు పాలమండళ్లను నియమించామని చెప్పుకొచ్చారు. మిగిలిన వాటిపైనా దృష్టి సారిస్తామని మంత్రి చెప్పుకొచ్చారు.

# 12 ఏళ్ల పోరాటం ఎన్నో నిద్రలేని రాత్రుల్ని గడిపా

**అమరావతి:** ఏపీ మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్ప శ్రీవాణికి ఊరట దక్కింది. ఆమె కులం విషయంలో వివాదం రేగింది.. ఏపీ హైకో ర్టులో ఇప్పటికే ఆమెకు రిలీఫ్ దక్కగా.. తాజాగా తనకు సుప్రీం కోర్టు నుంచి క్లియరెన్స్ వచ్చినట్లు స్వయంగా ప్రకటించారు. 'అంతిమ విజయం న్యాయానిదే. అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో కూడా గెలుపు నాదే. నాపై ఝర్వ విషయం లో వేసిన ని డిస్మిస్ చేసిన సుప్రీం కోర్టు. ధర్మో రక్షతి రక్షితః' అంటూ సుప్రీం కోర్టులో తాను విజయం సాధించినట్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.'12 ఏళ్లుగా కొంతమంది స్వార్థపరులు రాజకీయ స్వార్థం కోసం ఒక అబద్ధాన్ని వండి



వార్చారు. నా ఝర్వ విషయం లో వందల కంప్లైంట్‌లు, వందల ఎంక్వైరీలు. అధికారంలో ఉండి, అత్యున్నతమైన పదవిలో ఉండి కూడా ధైర్యంగా ఎంక్వైరీ ఫేస్ చేశాను. హైకోర్టులో ఎనిమిది గంటల క్రాస్ ఎగ్జామినేషన్ ఫేస్ చేశాను. వందల డాక్యుమెంట్స్ కోర్టుకు సమర్పించాము. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, అధికారంలో ఉన్నప్పుడు, పదవిలో ఉన్నప్పుడు ఎంక్వైరీ ఫేస్ చేసి విజయం సాధించినా ఆగని ఆరోపణలు. ఈరోజు ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నప్పటికీ ధర్మాన్ని నమ్మిన నాకు ఆ దేవుడి దయతో ఈరోజు భారతదేశ అత్యున్నత న్యాయస్థానంలో విజయం సాధించడం చాలా సంతోషంగా ఉంది. ఈ విజయం కోసం ఎన్నో నిద్రలేని రాత్రులు, ఎన్నో టెన్షన్స్, ఎన్నో సూటి పోటి మాటలు, ఎన్నో నిందలు , 12 ఏళ్లుగా విరామం లేని పోరాటం.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..